హుజూర్‌నగర్‌లో వలసలు వాపస్

- కాంగ్రెస్ నుంచి భారీగా బీఆర్ఎస్‌లోకి చేరికలు
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో తిరిగి బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగెస్ నాయకులు

సూర్యాపేట, మార్చి 8 (నమస్తే తెలంగాణ) : గత ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పి ప్రజలకు ఏదో బాగు చేస్తామంటూ నమ్మించి కాంగ్రెస్‌లో చేర్చుకున్న బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీ గుడ్ బై చెప్పున్నారు. ఇటీవల హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒంటెద్దు నర్సింహారెడ్డి నేతృత్వంలో చేరికలు జరగ్గా.. తాజాగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సమక్షంలో శనివారం మరికొందరు చేరారు. మేళ్లచెరువు మండం వేపలమాదారానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఎస్‌కే రజాక్, మన్సూర్‌అలీతో పాటు మరికొందరు బీఆర్ఎస్‌లో చేరేందుకు రాగా క్యాంప్ ఆఫీసులో గులాబీ కండువాలు కప్పి జగదీశ్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం పదిహేనున్నర నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం అందరికీ తెలిసిందన్నారు. పదేండ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసిందని గుర్తు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఉన్న పథకాలను కూడా కొనసాగించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అందుకే ఎన్నికల ముందు కాంగ్రెస్‌లోకి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు తిరిగి వస్తున్నారని తెలిపారు.

'లయోలా' గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్: గత 50 ఏండ్లుగా ఎటువంటి వివాదాలకు తావులేకుండా లయోలా పాఠశాల యాజమాన్యం నాణ్యమైన విద్యను అందించడం గొప్ప విషయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని భాషానాయక్‌తండాలో గల లయోలా పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం నిర్వహించగా, జగదీశ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. నాణ్యమైన విద్యను అందిస్తూ ఎంతో మంది వివిధ రంగాల్లో స్థిరపడేలా పాఠశాల యాజమాన్యం చేసిన కృషి ఎనలేనిదన్నారు. వేడుకలకు పూర్వ విద్యార్థులు హాజరు కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో లయోలా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్‌లూయిదాస్‌తో పాటు ప్రిన్సిపాల్ ఫాదర్ సునీల్, ఆకారపు రమేశ్, పుట్టా కిశోర్, చలసాని శ్రీనివాస్‌రావు, రాచర్ల కమలాకర్, జావిద్ అమల్, కృష్ణారావు, ఆనందరావు, వెంకట్‌రెడ్డి, శ్రీధర్, శంకర్, సైదిరెడ్డి, పురుషోత్తంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జనార్ధన్, శ్రీనివాస్‌యాదవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జాతర ఆహ్వానం

మేళ్లచెర్వు: మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి నేతృత్వంలో మేళ్లచెర్వు మండలం వేపలమాధవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం సూర్యాపేటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఆ గ్రామంలో ఈ నెల 13న జరుగనున్న తిరుపతమ్మ జాతరకు ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అమరనాయిని కొండల్‌రావు, గురవారెడ్డి, శ్రీనివాసరావు, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధరావత్ లక్ష్యకు నివాళి

ఆత్మకూర్.ఎస్: మండలంలోని కోటినాయక్‌తండా మాజీ సర్పంచ్ ధరావత్ మంగయ్య తండ్రి లక్ష్య (85) అనారోగ్యంతో శనివారం మృతిచెందగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి

గరిడేపల్లి: మహిళా దినోత్సవ వేడుకల్లో ఒంటెద్దు నర్సింహారెడ్డి

గరిడేపల్లి, మార్చి 8: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆకాంక్షించారు. గరిడేపల్లిలో బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు కేవీఎన్ రెడ్డి, హుజూర్‌నగర్ మాజీ జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, నాయకులు గాలి రామకృష్ణ, నకిరేకంటి ప్రసాద్, శోభన్‌బాబు, ఇసాక్, షేక్ సైదాబీ, రజిత, తోట భిక్షం, పెండెం వెంకట్రాములు, రాజ్‌మహ్మద్, లింగయ్య, సుందరయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల: స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ లకుమళ్ల జ్యోతిభిక్షంను ఘనంగా సన్మానించారు. సమావేశంలో బీఆర్ఎస్ నేరేడుచర్ల, పాలకవీడు మండలాధ్యక్షులు అరిబండి సురేశ్‌బాబు, కిష్టపాటి అంజిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, హుజూర్‌నగర్ మాజీ జడ్పీటీసీ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొప్పుల సైదిరెడ్డి, కడియం వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు ఎల్లబోయిన లింగయ్య, చిత్తలూరి సైదులు, మాజీ కౌన్సిలర్ తాళ్లూరి సాయి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు శ్రీనునాయక్, ఇనపాల పిచ్చిరెడ్డి, మర్రు శ్రీనివాస్, వెంకటరెడ్డి, కేవీఎన్ రెడ్డి, పసుపులేటి సైదులు, ఇంజమూరి రాములు, పల్లెపంగ నాగరాజు, శేఖర్, సుదర్శన్ పాల్గొన్నారు.

పరామర్శ..

గరిడేపల్లి: మండలంలోని పరెడ్డిగూడెం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు వీరంరెడ్డి అంజిరెడ్డి తండ్రి, సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి అన్న వీరారెడ్డి ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబాన్ని ఒంటెద్దు నర్సింహారెడ్డి శనివారం పరామర్శించారు. వీరారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. నాయకులు కీత జ్యోతిరామారావు, పంగ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా యొక్క క్లయింటు అయిన గుండు ఆదిలక్ష్మి, భర్త వీరబాబు, నివాసం గుడిబండ గ్రామం, కోదాడ మం॥ సూర్యాపేట జిల్లా గారి నుండి సంజాయిషీ పొంది సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు ఈక్రింది షెడ్యూల్ ఆస్తి రిజిస్ట్రార్ భాగపంపిణీ దస్తావేజు నెం.8152/2024 ద్వారా సంక్రమించి ఆనాటి నుండి తమ సంపూర్ణ స్వాధీన యాజమాన్య హక్కు కలిగి యున్నారు. ఇట్టి ఒరిజినల్ దస్తావేజు నెంబరు 8152/2024 దస్తావేజుకు మూలాధారమైన ఒరిజినల్ లికుదస్తావేజు నెంబర్లు రిజిస్ట్రేషన్ గిఫ్టు డాక్యుమెంట్ నెం.5854/2017 కోదాడలో జిరాక్సు తీసుకుని సమయంలో పోయినవి. ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కొరకు ఎంత వెతికినను లభించలేదు. ఇట్టి దస్తావేజును నా క్లయింటు అయిన గుండు ఆదిలక్ష్మి, భర్త వీరబాబు గారు ఏదైనా బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకు గాని, వ్యక్తులకు గానీ ఏ విధమైన తాకట్టు గాని, కుదవ పెట్టడం గాని చేసియుండలేదు. ఇట్టి ఆస్తిని తనఖాయుంచి నా క్లయింటు ప్రభుత్వ లేదా ప్రయివేటు బ్యాంకులలో లేదా ఇతర ఫైనాన్సు కంపెనీల నుంచి లోను తీసుకోదలచినారు. ఇట్టి దస్తావేజుల ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సంక్రమించి యున్న పక్షములో ఈ క్రింద తెలిపిన చిరునామాకి సంబంధిత ఆధార పత్రాలతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి వారం (3) రోజులలో తెలుపుకొనగలరు. దరిమిలా వచ్చిన ఆక్షేపణలు నా యొక్క క్లయింట్‌ను ఏ విధముగా కూడా బాధ్యులను చేయజాలవు. అభ్యంతరములు తెలియజేయవలసిన చిరునామా.

షెడ్యూలు ఆస్తి:

నల్లగొండ జిల్లా రిజిస్ట్రార్ గారి అజ్మాయిషీకి లోనై యుండి సూర్యాపేట జ్యురిసడిక్షన్‌లోను, సూరాపేట జిల్లా కోదాడ మండలం, గుడిబండ గ్రామ పంచాయితీ మరియు గుడిబండ రెవిన్యూ లిమిట్స్‌లో గ్రామకంఠంలో చేరియున్న బ్లాక్ నెం.6లో ఇం.నెం. 6-101/1 (అస్సెస్మెంట్ నెం.651) గల ఆర్.సి.సి. స్లాబుపై కప్పు ఇల్లు, ఈ ఇంటికి సంబంధించి కరెంటు వగైరా అన్ని వసతులతో సహా భాగపంపిణీ విస్తీర్ణం చ.గ.192లకు సరియైన 160.51 చ.మీ.లకు హద్దులు:

ఉత్తరం: మదుల నాగయ్య గారి ఇల్లు
దక్షిణం: గ్రామపంచాయితీ రోడ్డు
తూర్పు: యిర్ల మంగారెడ్డి గారి ఇల్లు
పడమర: గ్రామ పంచాయితీ రోడ్డు

ఇట్లు : నాగుబండి కృష్ణమూర్తి, అడ్వకేట్
అడ్వకేట్, ఇ.నెం.3-199/1/సి, పబ్లిక్ క్లబ్ ఎదురుగా, నయానగర్, కోదాడ-508206 సూర్యాపేట జిల్లా. సెల్ నెం.9848256389

లోక్ అదాలత్‌కు విశేష స్పందన

- జిల్లావ్యాప్తంగా 12,344 కేసుల పరిష్కారం

సూర్యాపేట లీగల్: విడిపోయిన జంటను లోక్ అదాలత్‌లో కలుపుతున్న న్యాయమూర్తులు

సూర్యాపేట లీగల్, మార్చి 8: సూర్యాపేట జిల్లా కోర్టుల ప్రాంగణంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. కక్షిదారుల సౌకర్యార్థం మొత్తం ఐదు బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొన్నేండ్లుగా విడివిడిగా జీవిస్తున్న ఐదు జంటలను కలిపారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం.శ్యామ్‌శ్రీ మాట్లాడుతూ ఆవేశంలో జీవితాలను నాశనం చేసుకోకుండా ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే అన్ని సర్దుకుపోతాయన్నారు. కాగా, సూర్యాపేట జిల్లా కోర్టుల పరిధిలో మొత్తం 5,475 కేసులు, జిల్లావ్యాప్తంగా 12,344 కేసులు పరిష్కారమైనట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి తెలిపారు.

సత్వర న్యాయం..

హుజూర్‌నగర్: లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం చేకూరుతుందని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ కోర్టులో నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవడం ద్వారా ఇరువర్గాలు విజయం సాధించినట్లు అవుతుందన్నారు. కాగా, లోక్ అదాలత్‌లో 2,862 క్రిమినల్, 11 సివిల్ కేసుల్లో కక్షిదారులు రాజీపడగా న్యాయమూర్తి వాటిని కొట్టివేశారు. బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిలు, 2,809 కేసుల్లో తమ నేరాలను అంగీకరించిన కక్షిదారులకు న్యాయమూర్తి రూ.3,73,300 జరిమానా విధించగా కక్షిదారులు చెల్లించారు. లోక్ అదాలత్ సభ్యులు కాల్వ శ్రీనివాసరావు, యాదగిరి, బాలకృష్ణ, సైదా, వెంకటేశ్వర్లు, నాగార్జున, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'రాజీమార్గమే రాజమార్గం'

కోదాడ టౌన్: పంతాలకు పోయి కక్షిదారులు డబ్బు, సమయాన్ని వృథా చేసుకోవద్దని, రాజీమార్గమే రాజమార్గమని సీనియర్ సివిల్ జడ్జి సురేశ్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు. శనివారం కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. పంతాలకు పోతే గెలిచేది ఒక్కరే అని, రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే.మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావు, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'అన్నదానం అభినందనీయం'

సూర్యాపేట లీగల్, మార్చి 8: జిల్లా కేంద్రంలోని కోర్టుల ఆవరణలో నిర్వహిస్తున్న మెగా లోక్ అదాలత్‌లో పాల్గొన్న కక్షిదారుల కోసం అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ శ్యాంశ్రీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జోన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా జోన ఫౌండేషన్ నిర్వాహకులు గండూరి ప్రవళికాప్రకాశ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి పర్వీన్ కౌసర్, జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు, అపూర్వ రవళి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ రమణ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్‌రెడ్డి, మల్లయ్య, సత్యనారాయణపిళ్లై, రామ్ మనోహర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ఫార్మసీ విద్యార్థులకు డిమాండ్

- రాష్ట్ర డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ రామకిషన్

సర్టిఫికెట్లతో ఫార్మసీ విద్యార్థులు

సూర్యాపేట రూరల్, మార్చి 8: ప్రపంచవ్యాప్తంగా ఫార్మసీ విద్యార్థులకు డిమాండ్ ఏర్పడిందని రాష్ట్ర డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ ఎ.రామకిషన్ అన్నారు. సూర్యాపేట పట్టణ పరిధిలోని రాయిన్‌గూడెం గ్రామ సమీపంలో గల వికాస్ ఫార్మసీ కళాశాలలో శనివారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కరోనా తర్వాత ఫార్మసీ విద్యార్థులకు ఆరోగ్య రంగంలో ఎంతో ప్రాధాన్యత పెరిగిందని పేర్కొన్నారు. అనంతరం 70 మంది విద్యార్థులకు పట్టాలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రెయిన్‌బో హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ నీరజ్‌బాయ్, వి.హరీశ్‌రెడ్డి, జె.కృష్ణప్రసాద్, రాష్ట్ర ఫార్మసీ కళాశాలల సంఘం అధ్యక్షుడు కె.రామదాసు, కళాశాల కరస్పాండెంట్ సాధినేని శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపాల్ ఆడెపు రమేశ్, పరిపాలన అధికారి దేవులపల్లి వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

చట్టాలపై మహిళలు అవగాహన పెంచుకోవాలి

- న్యాయమూర్తులు సురేశ్, భవ్య

కోదాడ కోర్టు హాల్‌లో మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

కోదాడ టౌన్, మార్చి 8: మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని, వాటిపై అవగాహన పెంచుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేశ్, జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ కోర్టు హాల్‌లో నిర్వహించిన వేడుకల్లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమన్నారు. మహిళలపై అఘాయిత్యాలు జరుగకుండా వ్యక్తుల ప్రవర్తనలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పలువురు మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ఆర్‌కే.మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, ధనలక్ష్మి, హేమలత, రమాదేవి, రజని, మేకల వెంకట్రావు, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

కోర్టులో వైద్య పరీక్షలు

సూర్యాపేట లీగల్, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సూర్యాపేట కోర్టులో మహిళా సంబంధిత వ్యాధులపై శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పరీక్షలు చేయించుకున్నారు. ప్రభుత్వ వైద్యులు విజయ్‌కుమార్, వి.భవ్య షణ్ముఖి, ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

అదృశ్యమైన మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత

మద్దిరాల, మార్చి 8: మండలంలోని కుంటపల్లి గ్రామానికి చెందిన కుందూరు వసంత గత ఫిబ్రవరి నెలలో అదృశ్యం కావడంతో ఆమె భర్త జితేందర్‌రెడ్డి మద్దిరాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. కాగా, వసంత శనివారం నల్లగొండలో కనిపించగా నల్లగొండ టూటౌన్ పోలీసుల సమాచారం మేరకు జితేందర్‌రెడ్డికి అప్పగించినట్టు మద్దిరాల ఎస్ఐ వీరన్న తెలిపారు.

'గురుకుల విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి'

చివ్వెంల,మార్చి 8: గురుకుల పాఠశాలల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో చివ్వెంల గురుకుల విద్యార్థి విశాల్ గోల్డ్ మెడల్ సాధించడం అభినందనీయమని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జి.విద్యాసాగర్ అన్నారు. శనివారం గురుకుల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 18,19 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 11వ రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో చివ్వెంల గురుకుల విద్యార్థి జి.విశాల్ అండర్ 14 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో, లాంగ్ జంప్, హై జంప్ విభాగాల్లో గోల్డ్‌మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో కలిసి విశాల్‌ను అభినందించారు. భవిష్యత్‌లో మరిన్న పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీడీ కృష్ణారెడ్డి, పీఈటీ రహీం పాల్గొన్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

రైతులతో కలిసి బీఆర్ఎస్ నిరసన

రైతులతో కలిసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి, మార్చి 8 : కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీరు అందించకపోవడంతో ఎండిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి నిరసనకు దిగారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం సూర్యతండాలో ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీళ్లు అందక పెద్దఎత్తున వరి పైర్లు ఎండిపోయాయి. దాంతో శనివారం బీఆర్ఎస్ నాయకులు బాధిత రైతులతో కలిసి ఎండిన పొలంలో దిగిన నిరసన తెలిపారు. ఆ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాల్వల ద్వారా ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు ఇస్తుందనే ఆశతో రైతులు యాసంగిలో వరి నాటు పెట్టారని, పొట్ట దశలో నీళ్లు అందకపోవడంతో పంటలు ఎండి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు ఎండిన ప్రతి ఎకరాకూ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ లకావత్ యాకూనాయక్, మాజీ ఎంపీటీసీ మాన్సింగ్‌నాయక్, శ్రీనూనాయక్, మంగూనాయక్, భిక్షంనాయక్, యాదగిరినాయక్, వెంకన్న నాయక్, మహిళా రైతులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న రాములు

నడిగూడెం, మార్చి8: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా ఇంత వరకు ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చలేదని విమర్శించారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కొరట్ల శ్రీను, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిశోర్, లతీఫ్‌బాబు, మస్తాన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

'శ్రమ దోపిడీ లేని సమాజాన్ని నిర్మిద్దాం'

సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

మునగాల, మార్చి 8: శ్రమ దోపిడీ లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో 'గౌరవంగా జీవించడం మా హక్కు' అనే అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. మహిళలు వంటింటికే పరిమితం అనే నానుడి నుంచి నేడు సమాజంలో అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మహిళల స్వేచ్ఛ, సమానత్వం, భ్రూణ హత్యలు, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మంగమ్మ, ఖాజాబి, కోటమ్మ, చంద్రకళ, మైసమ్మ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

'మహిళలపై దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి'

సూర్యాపేట టౌన్, మార్చి 8: మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు డి.స్వరూప అన్నారు. శనివారం అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రం సూర్యాపేటలోని కొత్త బస్టాండ్ నుంచి గాంధీ పార్క్ వరకు మహిళలతో కలిసి భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గాంధీ పార్క్‌లో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం ప్రతిన పూనుదామని అన్నారు. సమావేశంలో పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, కె.శిరీష, సూరం రేణుక, సంతోషి మాత, జయమ్మ, పద్మ పాల్గొన్నారు.

శ్రామిక మహిళా పోరాట దినం

ఆత్మకూర్.ఎస్: మండల పరిధి పాత సూర్యాపేట గ్రామంలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. పీఓడబ్ల్యూ జిల్లా కమిటీ సభ్యురాలు సామ ఉపేంద్ర, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కునుకుంట్ల సైదులు, జిల్లా కమిటీ సభ్యుడు సామ నర్సిరెడ్డి, ఎంవీఎఫ్ ఇన్‌చార్జి సైదులు, పీఓడబ్ల్యూ నాయకులు మరియమ్మ, జ్యోతి, పున్నమ్మ, నవభారతి, విజయ, వీరమ్మ, శైలజ, దేవకమ్మ పాల్గొన్నారు.

పురాతన నాణేలు, నోట్ల ప్రదర్శన

పురాతన నాణేలు, కరెన్సీ ప్రదర్శనను తిలకిస్తున్న పట్టణవాసులు

సూర్యాపేట టౌన్, మార్చి 8: కళాకారుడు, నాలుగు సార్లు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు నెలకొల్పిన పెండెం కృష్ణకుమార్ ఆధ్వర్యంలో సూర్యాపేటలోని పద్మశాలి భవన్‌లో శనివారం పురాతన నాణేలు, నోట్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనను రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎస్ఏ.హమీద్‌ఖాన్ ప్రారంభించి మాట్లాడారు. కృష్ణకుమార్ 400 పాత్రలను అభినయించి గిన్నిస్ రికార్డులు సాధించడంతో పాటు పురాతన నాణేలు, వివిధ దేశాల కరెన్సీ నోట్లు సేకరించి ప్రదర్శన నిర్వహించడం హర్షణీయమన్నారు. అనంతరం కృష్ణకుమార్ మాట్లాడుతూ.. తాను 194 దేశాల రికగ్నైజ్డ్ నాణేలు, 150 దేశాల కరెన్సీ నోట్లు, 4 వేల స్టాంపులను సేకరించానని, 1994 నుంచి మొదలుకొని నేటి వరకు వాడుకలో ఉన్నవాటిని ప్రదర్శనలో ఉంచామన్నారు. నేటి తరానికి పురాతన నాణేలు, స్టాంపులు, కరెన్సీపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎం.గోపాలకిషన్, డాక్టర్ గోవర్ధన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్వరూపశశికాంత్‌కు ఉత్తమ సామాజిక సేవ అవార్డు



అవార్డు అందుకుంటున్న మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యురాలు స్వరూపశశికాంత్

సూర్యాపేట టౌన్, మార్చి 8: జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యురాలు పెద్దపంగు స్వరూపశశికాంత్ ఉత్తమ సామాజిక సేవ అవార్డును అందుకున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్ అసోసియేషన్, తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ సీనోడు సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్వరూపశశికాంత్ చేస్తున్న విశిష్ట సామాజిక సేవలకు గుర్తుగా ఈ అవార్డును ప్రదానం చేశారు.

గరిడేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

గరిడేపల్లి, మార్చి 8: మండల కేంద్రం గరిడేపల్లిలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992-93 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు, వికాసియన్ రూరల్, అర్బన్ డెవలప్‌మెంట్ నేరేడుచర్ల సహకారంతో హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అపోలో హాస్పిటల్ డాక్టర్లు, పరిసర గ్రామాల వైద్య విద్యార్థులతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో గుండె, ఎముకలు సంబంధిత తదితర వ్యాధులకు చికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కరుణాకర్, సుమంత్, ప్రేమ్, శ్రీనివాస్, సునంద పాల్గొన్నారు.

పాత రైస్ మిల్లులో అగ్ని ప్రమాదం

కోదాడ రూరల్, మార్చి 8: అగ్ని ప్రమాదం సంభవించి ఫర్నిచర్ దగ్ధమైన ఘటన కోదాడ పట్టణ పరిధి హుజూర్‌నగర్ రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సమీపంలో గల ఓ పాత రైస్ మిల్లులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నో ఏండ్ల క్రితం హుజూర్‌నగర్ రోడ్డులోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సమీపంలో మూసివేసిన రైస్ మిల్లులో శనివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి ఫర్నిచర్ దగ్ధమైంది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజిన్‌తో మంటలను అదుపులోకి తీసుకు రావడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో యజమాని జేసీబీతో మిల్లు గోడలు కూల్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే, ప్రమాదంలో ఎంత నష్టం జరిగిందనేది తెలియరాలేదు. సమీపంలోని వ్యాపార సముదాయాల వారు బీడీ లేదా సిగరెట్ కాల్చి పడేయడంతో అగ్ని ప్రమాదం సంభవించిన్నట్లు భావిస్తున్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



సూర్యాపేట టౌన్: మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానిస్తున్న ఏఎస్పీలు

సూర్యాపేట టౌన్, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు, సిబ్బందిని, మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీలు నాగేశ్వర్‌రావు, జనార్దన్ రెడ్డి మహిళా పోలీస్ సిబ్బందిని సన్మానించారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో ఉత్తమ మహిళా రైతులను సన్మానించారు. కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డి.నరేశ్ పాల్గొన్నారు.

కోదాడ రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళా పంచాయతీ కార్యదర్శులను, సిబ్బందిని ఎంపీడీఓ రామచందర్‌రావు, ఎంపీపీ పాండురంగన్న ఘనంగా సన్మానించారు. కూచిపూడిలో మాజీ సర్పంచ్ శెట్టి సురేశ్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎంపీపీ చింతా కవితా రెడ్డి పాల్గొన్నారు.

మునగాల: మండలంలోని మాధవరం గ్రామంలో నిర్వహించిన మహిళ దినోత్సవంలో పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సన్మానించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్‌ను సన్మానించారు. తాటికొండ సీతయ్య, సోమన్న, సాయికిరణ్, సురేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

అర్వపల్లి: స్థానిక పీహెచ్‌సీలో మహిళ ఉద్యోగులను డాక్టర్ భూక్యా నగేశ్‌నాయక్ ఆధ్వర్యంలో సన్మానించారు.

తిరుమలగిరి: తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ చామంతి మార్కెట్ మహిళా సిబ్బందిని సన్మానించారు.

సూర్యాపేట అర్బన్: సూర్యాపేట ఆర్టీసీ డిపోలో పని చేస్తున్న మహిళా ఉద్యోగినులను డిపో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) బి.సైదులు తదితర అధికారులు సన్మానించారు.

పెన్‌పహాడ్: అనాజిపురం ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ కోడి లింగయ్య ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు.

గరిడేపల్లి: గరిడేపల్లి గ్రామ పంచాయతీలో మహిళా గ్రామసభ నిర్వహించారు. ఎంపీడీఓ ఆర్.సరోజ మాట్లాడుతూ.. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గరిడేపల్లి ఉమెన్స్, గర్ల్స్ ఫ్రెండ్లీ మోడ్రన్ గ్రామ పంచాయతీగా ఎంపికైనట్లు తెలిపారు.

చిలుకూరు: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మద్దిరాల: స్థానిక పోలీస్ స్టేషన్ స్వీపర్ పగిండ్ల వీరమ్మను ఎస్ఐ వీరన్న, ఏఎస్ఐ మల్లయ్య శాలువాతో సన్మానించారు.

సూర్యాపేట అర్బన్: మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు

కోదాడ రూరల్: ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా కార్యదర్శులను సన్మానిస్తున్న అధికారులు